# చిన్నారులకు ఊపిరి పోస్తున్నారు

## అత్యవసర సమయంలో 108 సిబ్బంది సేవలు
## అంబులెన్స్ లో సూపర్ స్పెషాలిటీ వైద్య సదుపాయం
## నాలుగు నెలల్లో 195 మంది నవజాత శిశువులకు సేవలు

**వాస్తవ నేస్తం,ఆదిలాబాద్ బ్యూరో :** మాతా శిశు మరణాలను అరికట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం, వైద్య ఆరోగ్య సంక్షేమ శాఖ ప్రత్యేక చర్యలకు శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా అన్ని జిల్లాల్లో ప్రత్యే కంగా మాతా శిశు ఆసుపత్రులు (ఎంసీహెచ్) లు ఏర్పాటు చేసింది. ప్రభుత్వ ఆసుపత్రిలో సాధారణ కాన్పులను ప్రోత్సహించేందుకు ఎంసిహెచ్ ఆసుపత్రు లు దోహదం చేస్తున్నాయి. గర్భిణీలు బాలింతలకు సేవలందించేందుకు 102 అమ్మఒడి వాహనాలను అందుబాటులోకి తీసుకువచ్చింది. నవజాత శిశు వులకు అత్యవసర వైద్య సేవలు అందించేందుకు 108 నియోనాటాల్ అంబులెన్స్ లను గత ప్రభుత్వం 2023 ఆగస్టు 25న ప్రారంభించింది. జిల్లా ఎంసిహెచ్ ఆసుపత్రికి అనుబంధంగా నియోనాటల్ అంబులెన్స్ ను అందుబాటుకు తీసుకువచ్చింది. ఈ అంబులెన్స్ సేవలు ప్రారంభించి ఏడాదిన్నర గడుస్తుంది. దీనిపై చాలా మంది మాతృమూర్తులకు అవగాహన లేకపోవ డంతో నవజాత శిశువులు నియోనాటల్ అంబులెన్స్ లో ఉచిత సేవలను అందుకోలేకపోతున్నారు.



### నియోనాటల్‌లో అందిస్తున్న సేవలు...

అప్పుడే పుట్టిన నవజాత శిశు వులు నెలలు ఇందాక ముందే పుట్టడం తక్కువ బరువుతో జన్మించిన శిశు వులకు అత్యవసరంగా సూపర్ స్పెషాలిటీ ఆసుప త్రులకు తరలించేందుకు నియోనాటల్ అంబులెన్స్ సేవలనుఅందిస్తుంది. ఇందులో ఆక్సిజన్ వార్మర్, వెంటిలేటర్, ఆటోమేటిక్ డిసిబ్రిలేటర్, వాల్యూమ్ ఇన్ఫులేషన్ పంప్, సిరంజి ఇన్ఫ్యూ పిజియన్ పంప్, మల్టీ మానిటర్, వంటి తదితర అత్యాధునిక యంత్రాలు అందుబాటులో ఉన్నాయి. నవజాత శిశువులకు అత్యవసర చికిత్స అందించే సదుపాయాలను అంబులెన్స్ లో సమకూర్చారు. 108 ను సంప్రదిస్తే వరంగల్ ఎంజీఎం, హైదరాబాద్ నిలోఫర్ తదితర ఆసుపత్రులకు తరలించడంలో ఈ అంబులెన్స్ ముఖ్య పాత్రను పోషిస్తుంది. గత నాలుగు నెలల్లో ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా 195 మంది నవజాత శిశువులకు నియోనాటల్ లో అత్య వసర వైద్య సేవలను అందించి సిబ్బంది ప్రాణాలను కాపాడారు.

### ఎన్నో ప్రాణాలను కాపాడాం..


**శివ కుమార్ అంబులెన్స్ పైలట్, అదిలాబాద్**



సమాచారం అందిన వెంటనే నజాత శిశు వులను ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నుంచి జిల్లా ఆస్పత్రికి తీసుకు వస్తున్నాం చిన్నారుల పరిస్థితి విషమంగా ఉంటే మెరుగైన వైద్యం కోసం నీలోఫర్, ఉస్మానియా, గాంధీ ఆసుపత్రులకు తరలిస్తున్నాం. ఈ అంబులెన్స్ లో అన్ని రకాల అధునాతన సేవలు అందుబాటులో ఉన్నాయి. సమాచారం అందిన వెంటనే స్పందిస్తు న్నాం. వందల మంది నవజాత శిశువుల ప్రాణాలను కాపాడినాం.

### 24 గంటలు సేవలు..

**– సిలవేరి ప్రదీప్ నివాస్ ఎన్ ఈ ఎం టీ**



నవజాత శిశువులకు సంబంధించి అత్యవసర అంబులెన్స్ సేవలు 24 గంటల పాటు అందుబాటులో ఉంటాయి మా సిబ్బంది నిరంతరం విధులు నిర్వహిస్తూ పని చేస్తున్నారు ఈ అంబులెన్స్ లో మినీ ఐసియూ ల ఉంటుంది. గడిచిన 4 నెలల్లో 195 మంది చిన్నారులకు వైద్యం అందించడం జరిగింది.

### ఉమ్మడి జిల్లాలో నాలుగు అంబులెన్సులు..

**– సామ్రాట్, ఉమ్మడి జిల్లా 108 సమన్వయ అధికారి**



ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని మంచిర్యాల, ఆసిఫా బా, నిర్మల్, ఆదిలాబాద్ వ్యాప్తంగా మొత్తం నాలుగు నియోనాటల్ అంబులెన్స్ లు అందుబాటులో ఉన్నాయి. 108 కు సమాచారం అందిన వెంటనే నియోనాటల్ అంబులెన్స్ లో నవజాత శిశువులకు మెరుగైన వైద్య సేవలను అందిస్తున్నాం. ఏ సమయం లోనైనా సేవలను అందించేందుకు సిద్ధంగా ఉన్నాం. నవజాత శిశువు పరిస్థితి విషమంగా ఉంటే మెరుగైన వైద్యం కోసం గాంధీ, నిలోఫర్, ఉస్మానియా ఆసుప త్రులకు తరలిస్తున్నాం. నియోనాటల్ ఉచిత సేవలను నవజాత శిశువుల మాతృ మూర్తులు వినియోగించు కోవాలి.

## రైలు ఢీకొని గుర్తుతెలియని వ్యక్తి మృతి

**వాస్తవ నేస్తం,తలమడుగు:** మండలంలోని ఉండం -కోసాయి రైల్వే స్టేషన్ మధ్యలో బుధవారం రైలు ఢికొన్న ప్రమాదంలో గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందినట్లు ఆదిలాబాద్ రైల్వే ఇంచార్జి భోజన్న తెలిపారు. మృతుడి పై బ్లూ కలర్ కోర్ట్, తెలుపు రంగు గీతల షార్ట్, బూడిద రంగు ప్యాంట్ ఉన్నట్లు తెలిపారు. మృతదేహన్ని రిమ్స్ మార్చురికి తరలించమన్నారు.

## తెలంగాణ ఉద్యమకారులను ఆదుకోండి



**వాస్తవ నేస్తం,బోథ్:** తెలంగాణ ఉద్యమంలో 2001 నుండి 2014 వరకు అలుపెరుగనిపోరాటం చేసిన బోథ్ మండల కేంద్రానికి చెందిన వెంకట రమణ గౌడ్,దీటి దేవిదాస్,బుధవారం గ్రామ పంచాయతీ కార్యాలంలో కార్యదర్శి అంజయ్య కు వినతిపత్రం అందించారు, వెంకట రమణ గౌడ్ మాట్లాడుతు.. ఉద్యమంలో అరెస్ట్ అయి జైలు నిర్భంధంకు గురై సర్వం కోల్పోయమని, ఆనాడు ఉద్యమంలో రాష్ట్ర సాధనకు కుటుంబాలను సైతం పక్కన పెట్టి గల్లీ నుండి ఢిల్లి వరకు ఉద్యమంలో పాల్గొన్నామని రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి ఇంటి స్థలాన్ని కేటాయించి ఇంటి నిర్మాణం చేసి ఇవ్వాలని, ప్రతి నేల గౌరవ వేతనం రూ.25 వేలు ఇవ్వాలని అన్నారు. ఉచిత బస్ సౌకర్యం కల్పించాలని, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని అన్నారు. ఉద్యమ కారుల పిల్లలకు ఉచిత విద్యను అందించాలని అన్నారు. ఉద్యమ కారులకు ప్రతి ఒక్కరికి మూడు ఎకరాల భూమి ని కేటాయించాలని అన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి



**వాస్తవ నేస్తం,బోథ్:** మండలంలోని కనుగుట్ట గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ ఆకుల రాజేందర్ తల్లి ఇటీవల మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి జోగు రామన్న బుధవారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆయన వెంట బోథ్ సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షులు బండారి శ్రీధర్ రెడ్డి, డాక్టర్ స్వామి మాజీ, సదానందం, యానయ్య, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రూపచంద్, ఇప్తాకర్, మండల బిఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

## మెనూ అమలు చేస్తున్నారా..?

**విద్యార్థులను అడిగి తెలుసుకున్న సిపిఎం నేతలు**



**వాస్తవ నేస్తం,తలమడుగు:** మండల కేంద్రంలోని బాలుర వసతి గృహాన్ని సందర్శించిన సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి దర్శనాల మల్లేష్. ఈ సందర్భంగా తలమడుగు బీసీ హాస్టల్ విద్యార్థులతో మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం హాస్టల్ విద్యార్థుల కోసం కొత్తగా తీసికొచ్చిన మెనూ అమలు అవుతుందా లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు . అమలు అవుతుందని విద్యార్థులు చెప్పినప్పటికీ ఏ రోజు ఏమి పెట్టాలో తెలియని స్థితిలో విద్యార్థులు ఉన్న తీరు చుస్తే మెనూ అమలు తీరు అనుమాన స్పదంగా వున్నదని అయన పేర్కొన్నారు . అన్ని వసతి గృహాల్లో కచ్చితంగా కొత్త మెనూ అమలు అయ్యేలా అధికారులు ,ప్రజాప్రతినిధులు పర్యవేక్షణ చేయాలనీ అయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బొజ్జ ఆశన్న సిపిఎం పార్టీ మండల కార్యదర్శి లింగాల చిన్నాన్న, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు అగ్గిమల్ల స్వామి పాల్గొన్నారు.

## కోర్టులపై నమ్మకం వుంది

**కరీంనగర్ :** మాజీ మంత్రి కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ హాట్ కామెంట్స్ చేశారు. బిఆర్ఎస్ ను బొంద పెట్టాలనే కాంగ్రెస్, బిజెపి రెండు పార్టీలు ప్రయత్నిస్తున్నాయని ఆరోపించారు. అధికారం ఉందని ఎన్ని కేసులు అయినా పెట్టొచ్చున్నారు.న్యాయస్థానంపై నమ్మకం ఉందని, కేటీఆర్ కడిగిన ముత్యాల బయటకు వస్తారని స్పష్టం చేశారు. కరీంనగర్ లో మేయర్ సునీల్ రావు తో కలిసి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన గంగుల కమలాకర్ మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ వేధింపులు చిన్నప్పటి నుంచి చూస్తున్నామని చెప్పారు. తెలంగాణ గడ్డపై పుట్టిన ఏ వ్యక్తి కేసులకు భయపడరు.. పారిపోరని తెలిపారు.

## ఫ్లై ఓవర్ నిర్మాణం మంజూరుకు కృషి: ఎంపి గోడం నగేశ్

### ఫ్లై ఓవర్ నిర్మాణానికి స్థల పరిశీలన



**వాస్తవ నేస్తం,ఇచ్చోడ :** మండలంలోని జాతీయ రహదారి ఆదిలాబాద్, నిర్మల్ వైపు వెళ్లే బైపాస్ వద్ద ఫ్లై ఓవర్ నిర్మాణం మంజూరుకు కృషి చేస్తానని అదిలాబాద్ ఎంపీ గోడం నగేశ్ అన్నారు. జాతీయ రహదారి తెలంగాణ రీజినల్ అధికారి శివకుమార్, నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా అధికారులతో కలిసి ఎంపీ ఫ్లైఓవర్ నిర్మాణం కోసం స్థలాలను పరిశీలించారు. సందర్భంగా ఎంపీ మాట్లాడారు. అదిలాబాద్ పార్లమెంట్ పరిధిలో ఉన్న జాతీయ రహదారి పై ఫ్లై ఓవర్ బ్రిడ్జి, సర్వీస్ రోడ్ల సమస్య లు బస్ షెల్టర్లు, సెంట్రల్ లైటింగ్ పనులను పరిశీలించడం జరిగిందన్నారు. నిర్మల్ సమీపంలోని కడ్తాల్, వాంకిడి వద్ద ఫ్లై ఓవర్ నేరడిగొండ వద్ద సర్వీస్ రోడ్ల నిర్మాణం, గాంధీనగర్ వద్ద సర్వీస్ రోడ్డు, గుడిహత్నూర్ బస్టాండ్ ఎదురుగా వద్ద ఫ్లైఓవర్, వాగాపూర్ దగ్గర ఫ్లైఓవర్ నిర్మాణం మావల వద్ద ఫ్లైఓవర్ తోపాటు సర్వీస్ రోడ్ల నిర్మాణానికి స్థలాలను పరిశీలించినట్లు ఎంపీ పేర్కొన్నారు. వీటిపై గత కొన్ని నెలల క్రితమే నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా అధికారులకు వినతి పత్రం అందజేయడం జరిగిందని ఎంపీ వివరించారు. ఇచ్చోడలో రోజు రోజుకు రద్దీ పెరుగుతున్న దృష్ట్యా త్వరలో ఫ్లైఓవర్, సర్వీస్ రోడ్ల నిర్మాణానికి పనులు చేపడతామని నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా తెలంగాణ రీజినల్ అధికారి శివకుమార్ ఎంపీ తో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పిడి శ్రీనివాసులు, టీం లీడర్ ప్రసన్నకుమార్, నాయకులు తాటి పెల్లి రాజు, కృష్ణ కుమార్, పెందూరు తులసి తదితరులు పాల్గొన్నారు.

## నూతన గ్రామపంచాయతీలను ఏర్పాటు చేయండి

**– జిల్లా కలెక్టర్కు విన్నవించిన ఆదివాసీలు**



**వాస్తవ నేస్తం,బోథ్:** ఉమ్మడి బోథ్ మండలంలోని పార్డీ-బి గ్రామపంచాయతీ లోని ఆదివాసీ గ్రామాలైన టివిటి పల్లె, పరుపులపల్లె గ్రామాలను ఒక గ్రామ పంచాయతీగా, పార్డీ-కె గ్రామపంచాయతీలోని మామిడి గూడా, గొల్లాపూర్ గ్రామాలను ఒక గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గాజుల పోతన్న ఆధ్వర్యంలో ఆదివాసీలు జిల్లా కలెక్టర్ రాజర్షి షా, జిల్లా పంచాయతీ అధికారి శ్రీలత లను కలసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి మాట్లాడుతూ.. అభివృద్ధికి దూరంగా ఉంటున్న ఆదివాసి గుడేలలో కనీస మౌలిక వసతులు కల్పించడానికి, ఆచార వ్యవహారాలు సాంస్కృతిని కాపాడటానికి, పారిశుద్ధ్యం, పాలనలో భాగస్వామ్యం కొరకు మరో 200 నూతన గ్రామపంచాయతీలు ఏర్పడనున్న నేపథ్యంలో నూతన గ్రామ పంచాయతీల ఏర్పాటు చేయాలని కోరారు. సానుకూలంగా స్పందించిన కలెక్టర్ గారు డిపిఓ, ఎంపీడీవోలకు నూతన గ్రామ పంచాయతీల ప్రతిపాదనలు పంపాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మేస్త్రం లాలు రామ్, దత్తు, ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

